కథానిక :

ప్రతీకారం

ఆతను ముక్కుపచ్చలారని పసికందు. పట్టుమని పధ్నాలుగేళ్లు నిండాయో లేదో..! అతని పేరు కాళీప్రసాదు.

అయితే, బాబూ, ఫుండువంటి చలిలో గజగజ వణుకుతూ ఎక్కడికీ ప్రయాణం? ఆకలీ, తాపమూ వీటి రెంటినీ వెంటబెట్టుకొని ఎక్కడికి నాయనా సాహసించి పోతున్నావు?

ఆకలి...తాపము...హుఁ అతని కివి ఒక లెక్కా? అతని హృదయంలో రగుల్కొంటుండే చిచ్చుముందర అవి ఎంత పాటివి!

కటికచీకటి. వణుకు పుట్టించే చలి. కొన్ని గంటలనుంచీ ఏకధారగా వర్షము కురుస్తోంది. ఆకాశంలో కారుమబ్బులు అలముకున్నాయి. మచ్చుకొక రిక్కకన్య కూడా కానరాదు. గంగ అధోమాదిరిగా మొహం తేలవేసి ప్రవహిస్తూంది.

కాళీప్రసాదు అట్టే ఆలోచిస్తూ నిలబడ్డాడు. అత నెక్కడికి పోవాలి?

ఈ క్రూరప్రపంచంలో అతనికి తావు లేదా?

తనకు తెలీకుండానే ఒకచెట్టుకింద ఆగాడు.

దూరంలో ప్రేతభూమిలో తళుక్కుమంటూంది భగభగలాడే తేజస్సు. ఎక్కడిదా వెలుగు?

భౌతికయాత్రను చాలించిన ఒక మానవుని కబళించివైచే కారుచిచ్చు అది!

అటువంటి మృత్యుజ్యోతి అతని ముఖంలో తళుక్కుమంది.

క్రోధం, విసుగు, ప్రతీకారవాంఛ... అంత లేత ముఖంలో కూడా దాగివున్నాయ్.

జీవితంలోని విషాదఘట్టాలన్నీ అతని మనస్సో మారు నెమరవేసింది.

పాపం, అతని వయస్సు చూడబోతే పట్టుమని పదునాలుగేళ్లు లేవు. మరి అతని అనుభవాలు చూడబోతే...

కుటుంబాన్ని దారిద్ర్యదేవత క్రూర దంష్ట్రిలనుండి తప్పించటానికి తన తండ్రి పడ్డ పాట్లు ఒక్కమారు అతని కండ్లకు కట్టినట్లగపించాయ్.

చివరికి తండ్రి మరణావస్థ...అతని వెర్రి కేకలూ, దీనాలాపనలూ...తుదిమాటలూ చెవుల్లో గింగురుమన్నాయ్.

ఒళ్లు జలదరించింది!

ఆ పసికుర్రడు బలముకొద్దీ నేలను కాలితో తన్నాడు.

కోపావేశంతో "ప్రతీకారం...ప్రతీకారం" అని ఎలుగెత్తి అరచాడు.

వినీలమేఘాలు ఆ బాలునికి జవాబు యిచ్చాయి. ఉరుములు గగనవీథిని మారుమ్రోగాయి. మెరుపుతీగెలు ఆకసమంతా

శ్రీ చెరుకుమూడి రాధాకృష్ణమూర్తి

అలముకొన్నాయి. ఘోరగర్జనతో ఒక పెట్టున కుంభవర్షం కురిసింది. ఎక్కడ జూచినా వెల్లువలే!

కానీ పాపం! ఈ జోరువాన ఆ పసికందు లేతహృదయంలో రగుల్కొంటుండే బాధను ఇనుమడింపజేసింది.

ప్రేతభూమిలో శవాన్ని దహిస్తుండే మంట ఆర్పినవర్షం...అదే వర్షం ఈ బాలుని హృదయాంతర్భాగంలోని జ్వాలకు ఆజ్యం పోసి విసనక్రతో విసిరింది.

మళ్ళీ గద్గదకంఠంతో అరిచాడా డింభకుడు. "కసి...కసి తీర్చుకోవాలి...నా కొంపకు చిచ్చుపెట్టిన కఠినాత్ముని రూపుమాపాలి."

దూరంలో జ్యోతి కనిపించింది. ఏం బుద్ధిపుట్టిందో ఏమో దానివైపు దారి తీశాడు కాళీప్రసాద్.

ఆ వెలు గెక్కడిది? కోవెల గర్భగుడిలోంచి వస్తుందా వెలుగు.

దగ్గరకు పోయి చూచాడు. లోనుంచి గడియ వేసివుంది ఆ గర్భగుడికి.

గుడ్డలు బాగా తడిసిపోయాయి. అపరిమితమైన చలి ఆ బాలు నావరించింది. అలసి సొమ్మసిలిపోయి కోవెల మెట్లమీద కూలబడ్డాడు.

అతని హృదయంలోని ఆరాటం ఇంకా సమసిపోలేదు. అట్టే ఆలోచిస్తూ కూచున్నాడు.

ప్రకృతికన్య బాలునిపై జాలిగొని జోలపాటపాడుతూ అతణ్ని నిద్రబుచ్చింది.

ఆ నిద్రలో అతని కోకల. అతని తండ్రి తన కట్టెదుట నుంచున్నాడు. ఈర్ష్యా, క్రోధం, కసి...ఇవి అతని ముఖంలోంచి మటుమాయమైనాయ్. వాటి స్థానే సంతోషం చిందులు తొక్కుతుంది. తండ్రి మెల్లగా తన శిరస్సుపై చేయివైచి 'లే. నాయనా, దిక్కులేనివాడికి దేవుడే దిక్కు, కసితీర్చుకోవాలంటే, అతడున్నాడుగా. లే, ఇక భయ మెందుకు?'

కాళీప్రసాదు ఉలిక్కిపడి లేచాడు.

ఏడీ తండ్రి?

"ప్రతీకారం.....ప్రతీకారం" అనే మాటలు అప్రయత్నంగా అతని పెదవుల నుండి దూకాయి.

ఇంతలో ఎవరో కొత్తమనిషి తన శిరస్సుపై చేయివైచినట్లు చూచాడు. తన తండ్రియేనా ఇతను? చనిపోయిన తండ్రి మళ్లీ తనను ఉద్ధరించడానికోసం పునర్జీవుడయ్యాడా?

ఆ కొత్తమనిషి చేతిలో లాంతరు ఉంది. ఆ దీపపుకాంతి కాళీప్రసాదు ముఖాన్ని సోకింది.

ఆగంతుకుడు బాలునివైపు అట్టే చూచాడు. ఆ చూపుల్లో దయారసం తొణికిసలాడుతూంది!

"ఇతనేనా తన స్వప్నంలో కనిపించింది. విస్తుపోయాడు కాళీప్రసాదు."

"బిడ్డా, ఎవరవు నాయనా..."

ఆ కంఠంలో ఎంత దయ, ఏంత ప్రేమ ఉట్టిపడుతున్నాయ్.

"నేనొక బ్రాహ్మణబాలుణ్ణి."

"అయితే ఈ నిశీథంలో ఇంతవర్షంలో ఒంటరిగా తిరుగుతున్నా వెందుకు నాయనా?"

"నాకు 'నా' అని చెప్పుకోదగ్గవాళ్లెవరూ లేరు. తల్లీ దండ్రీ లేని నిర్భాగ్యుణ్ణి నేను."

ఆ వృద్ధుడు నిట్టూర్పు విడిచాడు. ఆ మధ్యనే చనిపోయిన కన్నపుత్రుడు జ్ఞాపకం వచ్చాడతనికి, అశ్రుకణాలు పటపటరాలి క్రిందికి దొర్లాయి. తను పోగొట్టుకొన్న బాలుని స్థలాన్ని పూరింపడానికి ఈ బాలుణ్ణి దేవతలు తనకు ప్రసాదించారా యేమిటి" అని అచ్చెరువొందాడతను.

"నీ పేరేమి నాయనా?"

"కాళీప్రసాదు..."

"కాళీప్రసాదా?...ఈ దేవాలయం కాళీకాదేవిది ..ఆమె ఆశీస్సులు నిన్ను రక్షించుగాక. నేను ఈ దేవాలయం అర్చకుణ్ణి...లే, నాయనా, లే, మనం పోదాం. ఇంతటితో నీకు తండ్రి లేనికొరత తీరిపోతుంది.

* * *

ఆ రోజునుంచీ ఆ బాలుని కష్టాలు పటాపంచలయినాయ్. దేవీప్రసన్నుడు అతణ్ణి తనయింటికి తీసికొనిపోయినాడు. అర్చకుడు దయాస్వరూపురాలగు అతని ధర్మపత్ని, కాళీప్రసాదును సొంత బిడ్డ మోస్తరుగా ప్రేమిస్తూ ఆదరించారు.

అర్చకుని బిడ్డలిద్దరు కూడా-ఒక బాలుడు, ఒక బాలిక-అతణ్ణి ప్రేమించసాగారు.

కాలచక్రం గిర్రున తిరిగింది.

మేఘమాలను కాళీప్రసాదు కిచ్చి కట్టబెట్టాలని అర్చకుడూ, అతని భార్యా నిశ్చయించుకున్నారు.

కాళీప్రసాదు హృదయం నవనీతం లాంటిది. అతను సద్గుణాలకు అటపట్టువు. అంచేతనే అతనికి చెలికాండ్రు మిక్కుటం. ఇప్పుడు దేవాలయం తలుపులు సర్వదా తెరిచివుంచబడ్డాయి. వానలో చిక్కుకున్న బాటసారులకు ఎప్పుడూ గర్భగుడి అందుబాటులో వుంది. మరిన్నీ దిక్కుమొక్కు లేని బీదప్రజానీకానికి దానధర్మాలు దేవాలయంలో ప్రతినిత్యమూ జరుగుతుంటాయి.

అర్చకునిలో ఈ మార్పు రావడానికి కాళీప్రసాదే కారణభూతుడని లోకవిదితమైంది. కాలం హాయిగానే దొర్లిపోతూంది.

అయినా కాళీప్రసాదు హృదయంలోని ఆరాటం సమసిపోలేదు. కట్టబట్టా, తిన తిండీ లేని దౌర్భాగ్యదశలో నున్నపుడు కాళీప్రసాదును క్షోభపెట్టిన క్రూరసర్పమే ఇప్పుడు మళ్లీ తలయెత్తి బుసలుకొట్టూ అతని హృదయాన్ని కుంగదీస్తూంది. పగలనిలేదు, రాత్రనిలేదు...... అతనికిదే వ్యథ.

నడిరాత్రిలో ఇంట్లోవాళ్లంతా సుషుప్తిలో మునిగివుంటే కాళీప్రసాదు చీకట్లో తడుముకుంటూ దేవాలయానికి దారితీసేవాడు. ఆ కటికచీకట్లో ఒంటరిగా కూలబడి ఏమేమో ధ్యానించేవాడు.

మానవహృదయం ఎంత విచిత్రమైంది? ఎడతెంపిలేని ఈర్ష్య, క్రోధమూ, కసి, పగ...ఇవి దాన్ని కలచివేస్తుంటే దాని లోతుపాతులు గుర్తింపలేరు గదా?

* * *

దేవీప్రసన్నుని కుటుంబంలో దుఃఖరేఖలు ప్రాకాయి. అతని ఒక్కగాని ఒక్క కొడుక్కు జబ్బు. పాపం! తల్లిదండ్రుల కొకటే దిగులు. వాళ్లకు పుట్టినసంతానంలో ఒకరివెంబడి ఒకరు మృత్యువు వాతబడ్డారు. ఆఖర్కు మిగిలిన దిద్దరు. ఇప్పుడు జబ్బుతోవుండే బాలుడూ, అతని సోదరి మేఘమాల. రోగం క్షణక్షణానికీ ముదిరిపోతూంది. అయితే తమ కుమారుణ్ణి ఎవరు రక్షిస్తారు? ఉన్నాడుగా కాళీప్రసాదు ......దేవి భక్తుడు!

స్నానంచేసి తడిబట్టలతో గర్భగుడిలో హోమంముందు కూచొని మంత్రాలుచ్చరిస్తున్నాడు కాళీప్రసాదు. దేవికి నైవేద్యం పెట్టాడు. దేవి సంతృప్తురాలైనట్లు తోచింది. ఆ జ్వాలు మింటికెగిసి పోతూన్నా యెందుకు? కాళీప్రసాదు తదేకధ్యానంతో వున్నాడు. ఇన్నాళ్ళనుంచీ అతని హృదయాన్నిసంక్షోభపెడుతుండే బాధ మళ్లీ ప్రత్యక్షమైంది. ఈ బాధ తీవ్రతను యింటిలో మంచం మీద మూల్గుతూ పడుకున్న బాలుని మాట మరిచిపోయాడు కాళీప్రసాదు. ఒక్కమారు అతని హృదయంలో దాగివుండే రోషం పైకుబికింది.

అప్రయత్నంగా "కసి...కసి"అని ఎలుగెత్తి అరచాడు కాళీప్రసాదు.

ఆ శబ్దానికి కోవెలగోడలు కంపించిపోయాయి. నీ కోరిక నెరవేరిందన్నట్లు జ్వాల ఒక్కమారు పైకి లేచింది...మళ్ళీ చల్లబడిపోయింది.. ఇంటిలో...

అర్చకుని బాలుడు భౌతికయాత్ర చాలించాడు. తల్లిదండ్రులు గొల్లున ఏడుస్తున్నారు.

కాళీప్రసాదు తన తప్పిదాన్ని గుర్తించాడు. ఆ బాలుని బతికించమని తను దేవిని కోరియుంటే ఆ బాలుడు బతికివుండేవాడు.

అయితే ఏం లాభం?

అయిందేదో అయిపోయింది.

గతించినదానికి వగచి లాభమేమి?

మేఘమాల సంగతేమిటి?

తన సోదరుడు దివికేగిన దినమే...ఆవిడ పెదవులమీద నృత్యంచేసే చిరునవ్వు కాస్తా మటుమాయమైంది.

దిగులు, విచారంతో కుంగిపోయింది. హృదయవేదనతో ఆవిడకూడా మంచమెక్కింది.

* * *

కటికచీకట్లు నలుదిక్కులా కమ్ముకున్నాయ్. గాలీ, వానా, దిక్కులు దద్దరిల్లేటట్లు ఉరుములు.

దురదృష్టజాతకుడు కాళీప్రసాదు ఈ రోజు కూడా కాళీకాదేవిగర్భగుడిలో కూచొని ఆరిపోయిన కంఠంతో ఏమేమో పలవరిస్తున్నాడు. ఆందోళనతో పదేపదే తన చూపులను దూరంలోవుండే పూరికొంపకేసి ప్రసరిస్తున్నాడు. కిటికిలోగుండా కనిపిస్తూంది - మంచం మీద మూల్గుతుండే మేఘమాల - తన భావిశ్రేయసి...

ఉన్నట్లుండి దూరంలో రోదన వినిపించింది. తుళ్లిపడి వెనక్కు తిరిగిచూచాడు కాళీప్రసాదు.

ఎవరది? దేవీప్రసన్నుడే!...పిచ్చివాని మోస్తరు వర్షంలో పరుగెత్తుతున్నాడు.

కాళీప్రసాదు అతణ్ణి వెంబడించాడు. ఆ వృద్ధుని చేయిపట్టుకొని 'మేఘమాల?' అనిమాత్రం అనగలిగాడు.

'నన్ను పోనీ...నన్ను పోనీ...నాకో వింత దృశ్యం కనిపిస్తూంది' అని పెద్దపెట్టన అరుస్తూ అర్చకుడు చెయ్యి విదిలించాడు.

కాళీప్రసాదు ఆ వున్మత్తుని చేయి గట్టిగా పట్టుకొని, 'దృశ్యమా? ఏమి దృశ్యం బాబూ' అని అడిగాడు.

'అబ్బా, నన్ను పోనీ...నే వెతకాలి' విసుక్కున్నాడు కాళీప్రసాదు.

'వెతుకుతున్నారా? ఎవర్ని బాబూ? మీరు దేనికి వెతుకుతారు?'

(32 వ-పేజీ చూడుడు)

మరియు నొకవంక విజయోత్సవములు సాగుచునేయున్నవి. భద్రిసరోవరతీరమున గల స్కంధావారమునను పాఖాలసరోవరతీరమున గల స్కంధావారమునను కదలిక యతిశయించెను. కాకతీయవీరభటు లందరకు వారివార స్కంధావారములకు చేరికొని సర్వసన్నద్ధులై యుండ నాజ్ఞ లయ్యెను. పడవవాండ్లు చేయు సన్నాహములు వృద్ధి నొందుచుండెను. ఉత్సవము లయిపోయినమరునాడు ఓరుగల్లువీధు లన్నియు శాంతము లయ్యెను.

ఆనాటి తెల్లవారుఝామున భద్రిసరోవరతీరమున దివిటీలు అసంఖ్యాకముగా కానవయ్యెను. దేవత లప్పుడప్పుడు ఆ సరోవరజలములలోనికి చిత్రవిచిత్రమార్గముల నవతరించుచుందు రను జనప్రథ కలదు. ఈనాడక్కడనుండి యనేకసహస్రసంఖ్య లగు సేనలు కదలెను. అట్లు వారమదినములలో నటనుండి రెండులక్షలసేన కదలెను. దానికి అంబదేవుడు సర్వాధికారి. మరి రెండులక్షలసేన పాఖాలనుండి బయలుదేరెను. దానికి అదిదమ్మ యధికారి.

ఆ సేనలు కదలిపోయిన పిమ్మటఓరుగల్లునగరము నిర్మానుష్యమే ఐనదా యనునట్లుండెను. కోటగోడలు కట్టుట సాగుచునే యుండెను. ఇప్పు డందులో అంబదేవుని స్థానమున గోనగన్నారెడ్డి నియమితుడై యా వ్యవహారములు నిర్వహించుచుండెను.

గండనికి సైన్యములో చేరవలె నను నుత్సాహము కలిగినది. మేచయ యాతని క్షేమ మర్థించి దూర మంపివేయదలంచియుండెను. గండని నూరుమంది యుద్ధవీరుల కధికారిని జేసి తన స్కంధావారరక్షకభటులలో నుండ నియమించి యంబదేవుడు వెంట గొంపోయెను.

ప్రతీకారం

(12-పేజీ తరువాయి)

'నేను ఎవరికొంప కూలదోశానో వాళ్ల కోసం!'

'ఎవరు వాళ్లు? మీరేమి చేశారు?'

'ఇదిగో...చూడు...ఈ దేవాలయం... ఇది ఎవరు కట్టించారో...వాళ్లను...ఆ భార్యాభర్తల్ని.. ఆ చిన్నారికొడుకును...ద్రోహబుద్ధితో నాశం చేశానా... అబ్బ నన్ను వదులు. నేను పోవాలి...... వాళ్లు పాపం ఏమి కష్టపడుతున్నారో... వాళ్లను కలుసుకుంటా.'

'శాంతించండి....శాంతించండి...వాళ్లు మీ కెక్కడ కనిపిస్తారేమిటి?'

'అయ్యయ్యో! నా పాపానికి తగిన శిక్ష అనుభవిస్తున్నా నా కొంప కూలింది. నా కుటుంబం నాశనమైంది. ఒక్క మేఘమాలతప్ప అందరినీ కోల్పోయాను....'

'అబ్బబ్బ...నన్ను విడు...ఈ రోజే... ఈ రాత్రే.. వాళ్లను కల్సుకుంటా!'

'ఎప్పుడో చనిపోయినవాళ్లను మీ రెక్కడ కలుసుకుంటారు బాబూ?'

'చనిపోయారా? చనిపోయార...... ఊహుం...వాళ్లు చని లే! కాళిమాత నన్ను ప్రేరేపించింది......నే పోతా...ఆ చంటిబాలుణ్ణి వెతుకుతా.. ఆ బాలుని శాపం నన్నీగతికి తెచ్చింది...ఆ శాపవిముక్తికే... నాముద్దుబిడ్డ మేఘమాల బతకడానికే... నేను వెళ్లుతా!"

అర్చకుడు ఒక్కవూపున పట్టు విదిలించుకొని పరుగెత్తాడు.

కాళీప్రసాదు మళ్ళీ వెంబడించాడు.

దేవీప్రసన్నుడు వున్నట్లుండి ఆగాడు.

'ఎవరు నువ్వు' అని ఆరిపోయిన కంఠంతో అడిగాడు.

'నేనే మీరు ఏ బాలునికోసం తహతహలాడుతున్నారో అతణ్ని నేను...మీ అన్వేషణ పూర్తయింది.'

'నీవా! నీవేనా' ఆ వున్మత్తుని కంఠం బొంగురుపోయింది.

'నీవా.. నన్ను నువ్వేనా శపించింది...,' అంటూ దేవీప్రసన్నుడు నేలకొరిగాడు.

'అయ్యో...నే నెంతపాపం ఒడిగట్టుకొన్నాను...నాప్రాణం తీసుకోనాయనా, నా కుటుంబానికిమటుకు శాపవిముక్తి చెయ్యి...'

ఇవీ ఆ వృద్ధుని తుదిమాటలు.

దూరంలో మరణావేదన.........మరుక్షణంలో మేఘమాల అంతరించింది.

కాళీప్రసాదుకు పిచ్చిపట్టినట్లయింది.

ఉన్మత్తునిలాగా కేకలువేస్తూ గర్భగుడిలోకి దుమికాడు.

దేవిచేతిలోని వాడియైన ఖడ్గాన్ని పుచ్చుకొని విగ్రహమును తుత్తునియలు చేశాడు.

'కఠినాత్మురాలా! ఇంతటితో నీ దాహం తీరిపోయిందా?' అని రోషావేశంతో అరిచాడు.

తళతళ మెరిసే ఖడ్గాన్ని గుండెలోకి గుచ్చుకున్నాడు. మరుక్షణం దేవిపాదముల ముందర అతని కళేబరం తటాలున పడిపోయింది.

కాళీప్రసాదుకు కోరినవరం సంప్రాప్తించింది. అయినా అదేమి చోద్యమో వరము కోరిన భక్తుణ్ని ఆ వరం తన పొట్టబెట్టుకుంది

(బెంగాలికథ ననుసరించి)

శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు

పంచమ ముద్రణము : వెల రూ 4-0-0

(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)

సంస్కృత మూలము. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారు మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు.

ఆంధ్ర గ్రంథమాల,

తపాలాపెట్టె 212, మద్రాసు.